ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్-ఈవినింగ్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 27వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 300 అపరాధ రుసుముతో వచ్చేనెల 3వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 21 వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యూయేషన్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ,బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని పేర్కొన్నారు.

పేదలకు అండ.. సీఎం సహాయ నిధి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి20: అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్‌కు చెందిన జి. రామారావు, చింతల్‌కు చెందిన బి.శ్రీనాథ్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షల చొప్పున మంజూరైన ఎల్ఓసీ పత్రాలను గురువారం కుత్బుల్లాపూర్‌లోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న



బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఎమ్మెల్యే వివేకానంద్‌లకు ఎల్ఓసీలు మంజూరు చేయించారు. దాంతో వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ కోర్సుల మొదటి మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతులు

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానపత్రం అందజేస్తున్న బాలయ్యనగర్ బస్తీ వాసులు

దుండిగల్, ఫిబ్రవరి 20: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజును గురువారం వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా శుభ కార్యాల్లో పాల్గొనాలంటూ పలువురు ఎమ్మెల్సీకి ఆహ్వానపత్రాలు అందజేశారు.

దూరవిద్య డిగ్రీ కోర్సుల ఫలితాల రీవాల్యూయేషన్

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ) ద్వారా అందించే అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యూయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ కోర్సుల సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల రీవాల్యూయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.500 చొప్పున చెల్లించి ఈనెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబుపత్రం నకలు పొందేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 23లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

వీసీకి శుభాకాంక్షలు

వీసీ కిషన్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జేఏసీ నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 20 : జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన టి కిషన్‌కుమార్ రెడ్డికి గురువారా వర్సిటీ జేఏసీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వర్సిటీలోని సమస్యలను వివరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ సలహాదారుడు రాజేశ్‌ఖన్నా, చైర్మన్ బొట్ల భిక్షపతి, రాష్ట్ర అధ్యక్షుడు బాల్గర్ సందీప్, ఉపాధ్యక్షుడు విక్రాంత్, ప్రధాన కార్యదర్శి దిలీప్, ఉపాధ్యక్షుడు సంజయ్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ బోధనలు ఆచరణీయం..

- జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 20 : సంత్ సేవాలాల్ బోధనలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని ఆయన చూపిన మార్గంలో నడవాలని జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వర్సిటీలోని యూజీసీ ఆడిటోరియంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీసీ టి.కిషన్‌కుమార్ రెడ్డి, ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ అభ్యున్నతి కోసం సేవాలాల్ చేసిన బోధనలు మరువలేన్నారు. సమాజ

జేఎన్‌టీయూహెచ్‌లో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, తదితరులు

సేవను కుటుంబ సేవగా భావించాలన్నారు విద్యార్థులు ఆచరణాత్మకమైన నైతిక అభివృద్ధిపై దృష్టిసారించి ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ మాధవికుమారి, కళాశాల ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి, ప్రొఫెసర్లు నిమ్మా నాయక్, ఆంజనేయప్రసాద్, బాలూనాయక్, రూప్‌సింగ్, రాంజీనాయక్, సైదానాయక్, బంజారా విద్యార్థి సంఘం నేతలు నరేందర్‌నాయక్, రాజ్‌కుమార్, భానుప్రకాశ్, ఆకాశ్‌నాయక్, శశి, సురేశ్, జీవన్, రాహుల్, సైదా, ప్రణీత, వైశాలి, అనూష, తేజస్విని పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి : డీసీ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 20: ఇండ్ల యజమానులు,షాప్ యజమానులు పన్నులను సకాలంలో చెల్లించాలని మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను వసూళ్లు ఆస్తి పన్ను పరిష్కార వేదిక విషయమై సమావేశం డీసీ సమావేశం నిర్వహించారు. డీసీ రాజు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుటకు గాను 'పరిష్కార వేదిక' నిర్వహిస్తున్నామన్నారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో అగ్నిప్రమాదం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 20 : కేపీహెచ్‌బీ కాలనీ మెట్రో స్టేషన్ సమీపంలోని మాన్యవర్ షోరూంలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి 8 గంటల ప్రాంతంలో షాపింగ్ మాల్‌లోని పై అంతస్తులో మంటల చెలరేగడంతో ఉద్యోగులు భయంతో బయటికిపరుగులు తీశారు. వెంటనే అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. కాగా మాల్‌లో ఆస్తి నష్టంపై ఇంకా స్పష్టత రాలేదు. ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదని కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపారు.

కళ్లద్దాలు పంపిణీ

జగద్గిరిగుట్ట ఫిబ్రవరి 20 : లయన్స్ క్లబ్ ఆఫ్ జీడిమెట్ల వారి సహకారంతో ఇటీవల గాంధీనగర్‌లో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో అవసరమైన 60మందికి గురువారం ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. భవిష్యత్‌లోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు వెంకట రాజాం, గుప్త, స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు జల్ది లక్ష్మీనాథ్, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఆదివారం ఆస్తి పన్ను పరిష్కార మేళా

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20: కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆస్తి పన్ను పరిష్కార మేళా నిర్వహిస్తున్నట్లు డీసీలు మల్లారెడ్డి, నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా ఆస్తిపన్ను చెల్లించడంలో తలెత్తే సమస్యలకు పరిష్కార వేదికగా ఈ మేళాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రం పనితీరును పరిశీలిస్తున్న శంభీపూర్ కృష్ణ

దుండిగల్, ఫిబ్రవరి 20: మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, ఏఐజీ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి శంభీపూర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొబైల్ స్క్రీనింగ్ వైద్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన

కొండాపూర్, ఫిబ్రవరి 20 : డివిజన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం పరిపాలన దినోత్సవ అవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంద్రజిత్ గుప్తాకు ఘన నివాళి

ఇంద్రజిత్ గుప్తా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి బీవీ విజయలక్ష్మి

మాదాపూర్, ఫిబ్రవరి 20: చంద్ర రాజేశ్వర్‌రావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, స్వాతంత్య్రసమర యోధుడు ఇంద్రజిత్ గుప్తా 24వ వర్ధంతిని సీఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి బీవీ విజయలక్ష్మి విచ్చేసి ఇంద్రజిత్ గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇంద్రజిత్ గుప్తా ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగా పీడితజన పక్షపాతిగా తుదిశ్వాస వరకు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వీ. చెన్నకేశవ రావు, సీఆర్ పాలిక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కూనం నేని రజనీ, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జ్యోసబట్ల కల్పన, కనపర్తి జ్యోష్న, వృద్ధాశ్రమ కమిటీ సభ్యులు ఎన్ రాజేంద్రరావు, టి తానియా, డాక్టర్ గోపీచంద్, ఆశ్రమ వాసులు మేనేజర్ శ్రీనివాస్,మహిళా సంక్షేమ కేంద్ర విద్యార్థినులు పాల్గొన్నారు

'సెయింట్ ఆంథోనీస్' సిల్వర్ జూబ్లీ వేడుకలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20: సెయింట్ ఆంథోనీస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలు రెండు రోజులుగా కొంపల్లిలోని జీబీఆర్ కల్చరల్ క్లబ్‌లో ఘనంగా జరిగాయి. హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ప్రారంభించారు. విద్యను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించే ప్రయత్నాలను వివరించారు. అనంతరం మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ సమగ్ర విద్య యొక్క ప్రాముఖ్యతపై ప్రేరణాత్మకమైన ప్రసంగం చేశారు. విద్యా విజయాలతో పాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. సెయింట్ ఆంథోనీస్ సంస్థ 25 సంవత్సరాలుగా విద్యా రంగంలో సేవలందిస్తుండటం అభినందనీయమన్నారు. వేడుకల్లో హెచ్ఎండీఏ హార్టికల్చర్ అసిస్టెంట్ కమిషనర్ డి. చక్రపాణి, మెట్రో టీవీ ఎండీ జయప్రసాద్, పుడోటా అరుల్‌రాజు, రుద్రరాజు, రామకృష్ణ రాజు హాజరు కాగా విద్యాసంస్థ చైర్మన్ ఎన్‌పీ సుందర్ రాజు, అకాడమీ డైరెక్టర్ ఎన్ఆర్ సరిత సిల్వర్ జూబ్లీ వేడుకల నివేదికను సమర్పించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న యువతి సహా ఐదుగురు అరెస్ట్

మాదాపూర్, ఫిబ్రవరి 20: మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం గంజాయి సేవిస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాలు ప్రకారం.. మాదాపూర్ చందానాయక్‌తండాలోని జీఆర్‌సీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో గురువారం గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు మధ్యాహ్నం దాడిచేసి పెంట్‌హౌస్‌లో వెంకటేశ్, విజయరెడ్డి, రాహుల్, శివకుమార్‌తో పాటు యువతిని అదుపులోకి తీసుకున్నారు. వారికి యూరిన్, దగ్గు పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు తేలింది.వారికి ఇంటి యజమాని రామచంద్రారెడ్డి మత్తు పదార్థాలు విక్రయించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారిలో ముగ్గురు ఉద్యోగం కోసం వెతుకుతుండగా, ఒకరు ఐటీ ఉద్యోగి, మరొకరు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

యువకుడు అదృశ్యం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 20 : కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో బస్తీరామ్ కుమవల్ కుటుంబం నివసిస్తున్నది. అతడి కొడుకు పవన్‌కుమార్ (21) ఈనెల 6న ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపోయాడు. తండ్రి ఫోన్ చేయగా పూణేలో ఉన్నానని, తన ఆరోగ్యం బాగోలేదని ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. దాంతో ఆందోళన చెందిన ఆయన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా అదృశ్యమైన యువకుడికి ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ మహిళతో పరిచయం ఉందని, ఆమెతో కలిసి పూణేకి వెళ్లినట్లు తెలిపారు. తన కొడుకుకి ఫోన్ చేసినప్పుడు ఆ అమ్మాయి ఫోన్ ఎత్తి మరలా ఫోన్ చేయవద్దని.. తన కొడుకును చంపేస్తానని బెదిరిస్తున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

24న జాబ్‌మేళా

శామీర్‌పేట, ఫిబ్రవరి 20: జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మూడుచింతల పల్లి ఎంపీడీవో గీతారెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 24న మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

పలుచోట్ల ఆక్రమణల తొలగింపు

కుత్బుల్లాపూర్ : చింతల్ బస్టాప్ వెనుక ఫుట్‌పాత్ ఆక్రమణలను కూల్చి వేస్తున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20: కుత్బుల్లాపూర్ 131 డివిజన్ చింతల్ నుంచి పద్మా నగర్‌రింగ్ రోడ్డు మీదుగా సుచిత్ర వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్ ఆక్రమణలను గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు సురేందర్‌రెడ్డి, రమేశ్ నేతృత్వంలో సిబ్బంది కూల్చివేశారు. కొన్ని రోజులుగా కాలనీలకు వెళ్లే అంతర్గత రహదారులకు వెళ్లే రోడ్ల వద్ద ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దాంతో ఉదయం, సాయంత్రం వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అంతేకాకుండా స్కూల్ బస్సులు, పెద్ద వాహనాలు ఈ దారుల నుంచి వెళ్లడం గగనంగా మారింది. కాలనీలవాసులు, వాహనదారుల ఫిర్యాదుల మేరకు కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం జేసీబీలు, ఇతర యంత్రాలతో ఫుట్ పాత్ ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. ప్రధానంగా చింతల్ బస్టాప్ నుంచి ఎల్లమ్మ గుడి వరకు ఆక్రమణలను తొలగించగా మిగిలిన ప్రాంతంలో త్వరలో తొలగిస్తామని వారు తెలిపారు.

దుండిగల్ : సర్వేనెంబర్ 454లో వెలసిన షెడ్డును తొలగిస్తున్న దృశ్యం

అసైన్డ్ భూముల్లో షెడ్ల తొలగింపు

దుండిగల్ : ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో ఏర్పాటు చేసిన షెడ్డును రెవెన్యూ అధికారులు గురువారం కుల్చివేశారు. గండి మైసమ్మ-దుండిగల్ మండల పరిధి దుండిగల్‌లోని సర్వేనెంబర్ 454 ప్రభుత్వ అసైన్డ్ భూమిని బీజేపీ నియోజకవర్గ నాయకుడి బంధువు ఆక్రమించి షెడ్లు నిర్మిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అదనపు కలెక్టర్ ఆదేశానుసారం గురువారం స్థానిక రెవెన్యూ సిబ్బంది జేసీబీ సహాయంతో షెడ్లను కూల్చివేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మండల రెవెన్యూ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 20: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 28, బజ్జి మిర్చి 18, కాకరకాయ 35, బీర కాయ 35, క్యాబేజి 10, ఫ్రెంచ్ బీన్స్ 40, క్యారెట్ 20, కాలీఫ్లవర్ 20, దొండ 40, చిక్కుడు 40, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 35, ఆలుగడ్డ 20, కీర 18, దోసకాయ 28, సొరకాయ 20, పొట్లకాయ (1) 15, కందగడ్డ 65, ఉల్లిపొరక 40, ఉల్లి గడ్డ 35, చింతకాయ-, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 41, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 40 నుంచి 50, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చి బఠాని 32, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40(200గ్రా.), ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 200, చింతపండు 140, కరివేపాకు 80 రూపాయలుగా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

దుండిగల్, ఫిబ్రవరి 20: మయూరినగర్ సబ్‌స్టేషన్ పరిధి కేటీఆర్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధి మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజాంపేటలోని రాఘవ రెడ్డి కాలనీ, నారాయణరెడ్డి కాలనీ, శ్రీనివాస కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, బాలాజీ హిల్స్‌కాలనీ పేజ్-2, బ్లాక్ నంబర్ 1,2,3, బాలాజీ అడోబ్ అవెన్యూ, బాలాజీ ఆదర్శ్ కాలనీల్లో కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

వసంతనగర్ సెక్షన్ పరిధిలో..

కేపీహెచ్‌బీ కాలనీ : వసంతనగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వాణి ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు భగత్‌సింగ్‌నగర్ కాలనీ, సర్దార్ పటేల్ నగర్, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేస్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చైతన్య తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శేషాద్రినగర్, వెంకట్రావు నగర్, టవర్ లైన్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

కుత్బుల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో..

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంకియానగర్ 11కేవీ ఫీడర్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వాణినగర్, ఇంద్రసింగ్‌నగర్, వెంకటవరనగర్, మహేంద్ర నగర్, కాకతీయనగర్, కాంచన్‌వాలా ప్రధాన రహదారి, ముద్దాపురం కాలనీ, సుదర్శన్‌రెడ్డి నగర్, వెంకన్న హిల్స్ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మోడీ బిల్డర్లు, వెంకటవర హిల్స్, వెంకటవరనగర్, సీపీఆర్ కాలనీ, భూమిరెడ్డి నగర్, ప్రశాంత్‌నగర్ ప్రాంత